

## నేడు రాచర్ల మండలంలో ఎమ్మెల్యే ముత్తుముల పర్యటన

**గిద్దలూరు పెన్ పవర్ జులై 7**

సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి 08 వ తేదీ మంగళవారం నాడు రాచర్ల మండలంలోని గ్రామాల్లో ఇంటింటికి పర్యటించనున్నారు. ఉదయం 10.00 లకు, సత్యవోలు గ్రామం. మధ్యాహ్నం 12.00 లకు, యడవల్లి గ్రామం. సాయంత్రం 4.00 లకు, గుడిమెట్ట గ్రామం. సాయంత్రం 6.00 లకు, సోమిదేవిపల్లె గ్రామంలలో పర్యటన చేస్తారు. ఈకార్యక్రమం జయప్రదం చేయాలని తెలుగు దేశం పార్టీకార్యాలయం ఒకప్రకటనలో పేర్కొంది.

పెన్ పవర్ ప్రకాశం

# సంక్షేమ పాలనకు నిదర్శనం కూటమి ప్రభుత్వం

### - సందడిగా ఇంటింటి ప్రచారం - కూటమి ప్రభుత్వ పాలనను వివరించిన ఎమ్మెల్యే కందుల - ప్రజల ముఖాల్లో వెల్లివిరిసిన సంతోషం - ప్రభుత్వం బాగా పనిచేస్తోందంటూ కితాబు











**మార్కాపురం ఆర్.సి ఇంచార్జి పెన్ పవర్ జూలై 7**

సంక్షేమ, అభివృద్ధి పాలనకు నిదర్శనమే కూటమి ప్రభుత్వమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కొనియాడారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో బాగంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్థానిక టిడిపి నాయకులతో కలిసి పట్టణం లోని 12 వ వార్డు, మార్కాపురం మండలం లోనీ రాయవరం, కొనకనమిట్ల మండలంలో వద్దిమడుగు గ్రామలలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. వారికి ప్రభుత్వంలో పొందిన లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. పింఛన్లు పొందిన వృద్ధులను, తల్లికి వందనం పడిన మహిళలను వారు పలకరించారు. ఏడాది కాలంలో సాధించిన ప్రగతిపై కరపత్రం అందించారు. వారి యోగక్షేమాలు అడిగుతూ సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు.ప్రజలు తన దృష్టికి పలు సమస్యలు తీసుకురాగా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని అన్నారు.నాలుగు వేల కోట్లు ఖర్చు చేస్తేనే ఆ ప్రాజెక్టు పూర్తవుతుందని త్వరలోనే ఆ ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలిపారు. త్వరలోనే మార్కాపురం జిల్లాను చేస్తామని పేర్కొన్నారు. వైసీపీ నాయకుల తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టారని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం గట్టి కృషి

### మార్కాపురం శాసనసభ్యులు నారాయణరెడ్డి స్పష్టం

**పొదిలి, పెన్ పవర్, జులై 7**

రాష్ట్రంలో రైతాంగ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం గట్టి కృషి చేస్తుందని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చెప్పారు సోమవారం నాడు మండలంలోని మూగచింతల గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతులకు 100% రాయితీపై ఖరీఫ్ సీజన్ కు కందులు ఆయన అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగపరుచుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు రాష్ట్రం లోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకుంటుందని ఆయన చెప్పారు మండల వ్యవసాయాధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు ఆయా పథకాలను అర్హులందరూ సద్వినియోగపరుచుకోవాలని వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు గురుబ్రహ్మం, వ్యవసాయ విస్తరణ అధికారి అరుంధతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మొహారం వేడుకలు

### పీర్ల కు చదివింపులు చేసిన భక్తులు

### పీర్లగుండం వెలిగింపు










**గిద్దలూరు పెన్ పవర్ జులై 7**

మొహారం వేడుకలు గిద్దలూరు , పరిసరగ్రామాల్లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం పెద్ద సరిగెస్ సందర్భంగా పేర్లను పూల భాషికాలతో, వెండిగొడుగులు , మంచి మంచి దట్టి లతో అలం కరించారు. ఈ సందర్భంగా భక్తులు గంధం, పప్పులు బోరుగులు, బెల్లం, పానకం , భాషికాలు సమర్పించగా ముజావార్లు స్వాములు చదివింపులు చదివించారు. ఇదేసమయంలో ముస్లీం ఆచారం ప్రకారం పీర్ల చావిడి ఎదురుగా గల అగ్ని గుండాన్ని వెలిగించారు . ఈ వేడుక తెల్లవార్లు జరుగుతుంది. తెల్లవారు ఝామున అలంకరించి పేర్లను గ్రామంలో పక్కీర్ల ప్రార్ధనలు , కనక తపేట్ల మోతల , బురగా వాయిద్యాల మధ్య ఉత్సవం చేస్తారు , ఈకార్యక్రమం పట్టణంలో ని రెండు చవిళ్ళలో ను, పరిసర గ్రామాల్లో జరుగుతుంది. ఇక్కడ ఖాదర్ వలి స్వామి, సయ్యద్ మియ్యా స్వామి, కాశమ్మ స్వామి , దస్తగిరి స్వాముల ను ప్రధానంగా ఆరాధిస్తారు. సోమవారం సాయంత్రం పేర్లు అంగరంగ వైభవంగా, వేలాదిమంది భక్తుల ప్రార్ధన్ల మధ్య స్నానాలకు బయలు దేరాయి .ఈసందర్భంగా ఖాదర్ వలి స్వామి ప్రజల మధ్య ఊరే గుతూ ఆశీస్సులు అందజేస్తారు. ఇదేసమయంలో సర్కార్ చావిడి పీర్లకు ఆహ్వానం పలికి రెండు పీర్ల చావిళ్ళ పీర్లు కలిసి స్నానాలకు వెళ్తాయి. ఈకార్యక్రమం ఆసాంతం అంగరంగవైభవంగా సాగుతుంది.ఈ వేడుకల కు పీర్ల చావిళ్లు విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు. అగ్ని గుండాలను ఆచారం ప్రకారం మానం . రమణారెడ్డి, అర్బన్ సీఐ సురేష్ తంబల్లపాలిలో ఎంపిపి కడప లక్ష్మీదేవి మాజీ ఎంపిపి వంశీధర రెడ్డిలు వెలిగించారు.

# అర్జీలను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలి

### - ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 07**

పిజిఆర్ఎస్‌లో అందిన అర్జీలను నాణ్యతతో నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక? (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, శ్రీధర్, జాన్సన్, పార్ధసారధి, విజయజ్యోతి లతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా అందిన దరఖాస్తులకు నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. నిబంధనల మేర ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, నిబంధనల మేరకు లేని దరఖాస్తులను అందుకు గల కారణాలను స్పష్టంగా ధరఖాస్తుదారుడికి తెలియజేయాల న్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారంచూపాలని స్పష్టం చేశారు. అర్జీల పరిష్కార ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ






**పుల్లల చెరువు పెన్ పవర్ జూలై 7**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాదిగ జాతి అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ జాతికే మణిరత్నమని పుల్లల చెరువు సర్పంచ్ బడిపాటి ఓబులు అన్నారు.సోమవారం పుల్లల చెరువు మండల కేంద్రంలో, ఆర్ ఉమ్మడివరంగ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం తో పాటు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఎంఆర్పిఎస్ నాయకులు ఘనంగా నిర్వహించి, అమరవీరులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పుల్లల చెరువు ఎంపీపీ కందుల వెంకటయ్య, పుల్లల చెరువు సర్పంచ్ బడిపాటి ఓబులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనకు మందకృష్ణ మాదిగ చేస్తున్న కృషి అనర్వచనీయమని వర్గీకరణ సాధించేంతవరకు విశ్రమించేది లేదన్నారు.ఎంఆర్పిఎస్ ఆవిర్భావం ఓ చరిత్ర అని స్థాపించిన మందకృష్ణ మాదిగ జాతికే వన్నె తెచ్చారని ఆయన తన జాతి అభివృద్ధితోపాటు దివ్యాంగులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు. అనంతరం ఎంఆర్పిఎస్ జిందాబాద్, మందకృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలతో హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో పుల్లల చెరువు ఎంపీపీ కందుల వెంకటయ్య, పుల్లల చెరువు సర్పంచ్ బడిపాటి ఓబులు, సింగా ప్రసాద్, బడిపాటి ఆంజనేయులు, పుల్లల చెరువు ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు వెంకటేష్, కుక్కముడి ముసలయ్య, గణేశ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయిని కళ్యాణికి ఘన సన్మానం



**పెన్ పవర్ ,కంభం జులై 7**

కంభం మండలంలోని ఎన్ఆర్ తురిమెళ్ళ ప్రాథమిక పాఠశాల నుండి బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయిని పి.వి.ఎన్ కళ్యాణి కి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ నాయుడు ఉపాధ్యాయురాలు జ్యోతి లక్ష్మమ్మ సిఆర్పి.అనురాధ సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయిని కళ్యాణి విద్యా సేవలను గుర్తుచేస్తూ,పాఠశాల అభివృద్ధికి ఆమె చేసిన కృషి ప్రశంసనీయమని అభినందించారు.నిబద్ధత కలిగిన గురువులకు ఎక్కడైనా మంచి గుర్తింపు ఉంటుందని బదిలీల ప్రక్రియలో భాగంగా ఉపాధ్యాయులు మరో పాఠశాలకు వెళ్ళినా వారి స్మృతులు పాఠశాలకు స్ఫూర్తిగా ఉంటాయని తెలిపారు.

## సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జులై 7**

సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రదాన ధ్యేయమని శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం కనిగిరి మునిసిపాలిటి 7వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు పరిష్కరించి కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నమన్నారు. సంవత్సర కాలంలో ప్రజలకు అందించిన అభివృద్ధి సంక్షేమంను కరపత్రాల ద్వారా ఇంటింటికి వెళ్లి తెలియజేసి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని యాప్ లో నమోదు చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణస్వామికి ఆదివారం ఆదాయం రూ. లక్ష, 48, వేల 681 రూపాయలు





**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 7**

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామికి ఆదివారం ఆదాయం రూ 1,48,681 లు వచ్చినట్లు శ్రీ నారాయణస్వామి వారి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, నారాయణస్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. దర్శన టికెట్లు అమ్మకం ద్వారా ఆదాయం రూ.66,230 లు, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయం రూ.29,870 లు , శాశ్వత అన్నదానమునకు ఆదాయం రూ.52,581 లు వచ్చినట్లు తెలిపారు శాశ్వత అన్నదాన పథకం నకు బేస్తవారిపేట గ్రామమునకు చెందిన ఆకుల వెంకటనారాయణ ధర్మపత్ని తిరుపతమ్మ రూ.30,116 లు మరియు సిఎస్పురం మండలం పెద్ద గోగులపల్లి గ్రామమునకు చెందిన మిరియం నారాయణ, బాల గురువమ్మ కుమారుడు నారాయణస్వామి రాధిక రూ .10,116 లు అందజేసినట్లు తెలిపారు.

## మాటలతోనే సరి.. మంచినీటి సదుపాయం ఎక్కడ మరి



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జులై 07**

ఒంగోలు మామిడి పాలెం ఎస్ ఎస్ ట్యాంక్ -1 మీద వాకర్స్ కోసం మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయాలని కోరుతూ ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ నూకతోటి రవికుమార్, అట్లూరి రాఘవులు, ఆడే రామ సుబ్బారావు లు జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. మంచినీటి సదుపాయం కోసం 2025 జూన్ 23, జూన్ 30 రెండు సార్లు జిల్లా కలెక్టర్ కి అర్జీ సమర్పించామని వాకర్స్ క్లబ్ వారు తెలిపారు. అర్జీలు ఇచ్చిన రెండు సార్లు కూడా ఒకసారి ఆర్వో ప్లాంట్ కోసం అర్జీ ఇమ్మని, రెండోసారి అంచనాలు తయారు చేసి టెండర్ ప్రక్రియ ద్వారా పనిని త్వరిత గతిన పూర్తి చేస్తామని మునిసిపల్ అధికారులు జవాబు ఇచ్చారని తెలిపారు. ఇప్పుడైనా స్పందించి వాకర్స్ కోసం మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. అదే సందర్భంగా ఎస్ఎస్ ట్యాంక్ గట్టుమీద నాలుగు చోట్ల షెడ్స్, బెంచీలు, టాయిలెట్స్ కూడా ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఇన్చార్జి కలెక్టర్ గోపాలకృష్ణ ఈ మేరకు స్పందించి సమస్య పరిష్కారానికి త్వరలో చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని తెలిపారు.

## ఎరువులు పురుగుమందుల షాపుల తనిఖీ

### ఏవో షేక్. మహమ్మద్.





**పెన్ పవర్ ,కంభం జులై 7**

ఎరువులు పురుగుమందుల షాపులను కంభం వ్యవసాయ అధికారి మహమ్మద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం కంభం పట్టణంలోని విత్తనాల షాపులకు సంబంధించిన స్టాకును ,ప్రిన్సిపల్ సర్టిఫికెట్లను, బిల్లు బుక్కులను పరిశీలించడం జరిగినది. విత్తనాల నాణ్యత పరీక్ష కొరకు మన గ్రోమోర్ సెంటర్, బాలాజీ ఏజెన్సీ షాపు ల నందు ప్రతివిత్తనాలు శాంపిల్ సేకరించి ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపుతామని తెలియ జేశారు. డీలర్లు అందరూ రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని రిజిస్టర్లను బిల్లు బుక్ లను సక్రమంగా నిర్వహించాలని తెలియజేశారు. సక్రమంగా రికార్డు లు నిర్వహించక పోయిన, విత్తనాల నాణ్యత ప్రమా ణాలు పాటించకపోయిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

### గార్ల పేట ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రాఘవాచారి



**పొదిలి, పెన్ పవర్, జూలై 7**

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని గార్ల పేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవాచారి అన్నారు సోమవారం నాడు మర్రిపూడి మండలం లోని గార్ల పేట ఉన్నత పాఠశాల కు చెందిన పలువురు ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారికి ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాఘవాచారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యాభివృద్ధి ద్యేయంగా, అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుల సేవలు ఎంతో ప్రశంసనీయమని ఆయన కొనియాడారు అలాగే బదిలీపై వెళ్తున్న తోగుట్ల బిక్షాలు, శ్రీరామ్ మురళి, షేక్ గౌస్ బాషా, కోమటనేని అమరేశ్వరి, తాళ్లూరి రమాదేవిలను శాలువ లు, పూలదండలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ ప్రసాదరెడ్డి, స్వర్ణ శ్రీ రమేష్, ఆదినారాయణ, ఖాదర్ బాషా, ఎస్ ఎం సి చైర్మన్ పి వెంకట మురళి బాబు తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**పొదిలి, పెన్ పవర్, జులై 7**

పొదిలిలో సోమవారం నాడు ఎం ఆర్.పి.ఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా పట్టణంలోని ఏబీ ఎం పాఠశాల వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ ల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పలువురు ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం తో పాటు మాదిగ జాతి లో చైతన్యం నింపిన మేధావి, ఎస్సీ వర్గీకరణ సృష్టికర్త, వర్గీకరణ సాధకుడు, మాదిగ జాతి ముద్దుబిడ్డ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదినం కూడా కావడం మరింత సంతోషదాయకమన్నారు అలాగే మందకృష్ణ మాదిగ బర్తడే కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు ముక్కర కిరణ్, వేల్పుల సురేష్, బూదాల బెంజిమెన్, తంగిరాల అఫిరస్, కరాటపు ఐజక్, ఆదిమూలపు రవి, సీనియర్ నాయకులు వేల్పుల నెహెమ్యా, గురజాల శాంత, గుంటకాని ఎలీషా, పి ఏసోబు, కే శ్యాంబాబు, గురజాల చక్రవర్తి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు మండలం లో జండాలు ఆవిష్కరించిన ఎం.ఆర్.పి.యస్ నాయకులు




**గిద్దలూరు పెన్ పవర్ జులై 7**

ఎం.ఆర్.పి.యస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎం.ఆర్.పి.యస్ ఉద్యమం ప్రారంభించి నేటికీ 31 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా , గిద్దలూరు మండలంలోని పలు గ్రామాలలో ఎం.ఆర్.పి.యస్ జెండాలు ఆవిష్కరణ చేశారు . ఈ సందర్భంగా గిద్దలూరు ఎం.ఆర్.పి.యస్ ఇంచార్జ్ కొండెపోగు దేవ ప్రభాకర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసి ఎన్నో సామజిక అంశాలపై పోరాడి విజయం సాధించిన ఘనత మంద కృష్ణ మాదిగకు దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు మంద కృష్ణ మాదిగ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గిద్దలూరు మండలం లోని ముండ్లపాడు, అంబవరము, కొమ్ముునూరు, సంజీవరావు పేట దేవానగరం, అంకాలమ్మ పల్లి, కృష్ణంశెట్టి పల్లి,పొదలకుంటపల్లి తదితర గ్రామాల్లో జండాలు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల ఎం.ఆర్.పి.యస్ అధ్యక్షులు కొమ్మునూరి వెంకటేశ్వర్లు, ఎంఇఎఫ్ అధ్యక్షులు సగినాల ప్రభాకర్, విజయ రాజు ఎం.ఆర్.పి.యస్ సీనియర్ నాయకులు పందిటి రజిని కుమార్, గుర్రం దానియేలు. బొప్పూరి ప్రసాద్, చెరుకుపల్లి లక్ష్మయ్య, పానుగంటి ఇశ్రాయేలు,మండల నాయకులు కొమ్మునూరి పెద్ద ఓబయ్య వినుకొండ చిన్న, బొమ్ము ఇరిమియా, సందాల కాశయ్య, కొమ్మునూరి దానం,దాసరి కిరణ్, కాల్వ భాస్కర్, దండు ఆనంద్, కొమ్మునూరి అల్లూరయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు మరియు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

## విద్యుత్ లైన్స్ మెయింటెనెన్స్ కోసం

## ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్





**గిద్దలూరు పెన్ పవర్ జూలై 7**

మంగళ వారం ఉదయం గం. 8:00 ల నుండి మధ్యాహ్నం గం. 1:00 వరకు 33% అంబవరం ఫీడర్ లైన్ మెయింట్నెన్స్ , ట్రీ కట్టింగ్ కారణంగా ముండ్లపాడు సబ్ స్టేషన్, బురుజుపల్లె సబ్ స్టేషన్, కృష్ణం శెట్టి పల్లె సబ్ స్టేషన్, కంచిపల్లె సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలైన తాళ్లపల్లె, బురుజుపల్లె తండా, దిగువ మెట్ట, కంచిపల్లె, అక్కలరెడ్డి పల్లె, రాజుపేట వెంకటాపురం మరియు కె. బయన పల్లె గ్రామాలలో విద్యుత్ సరఫరా , వ్యవసాయ విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. అలాగే పి ఆర్ కాలనీ సబ్ స్టేషన్ పరిధిలోని పి ఆర్ కాలనీ, అర్బన్ కాలనీ, కొంగళ వీడు రోడ్డు, విశ్వభారతి స్కూల్ ఏరియా, ఏ బి ఎమ్ పాలెం, శ్రీరామ్ నగర్, కొంగల వీడు, చంద్రారెడ్డి పల్లె,ఎన్ బయన పల్లె, నల్లగట్ల మరియు బ్రాహ్మణ పల్లె గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నాము. కావున గ్రామ ప్రజలు గమనించి సహకరించాలని డీఈఈ బి శేషగిరి రావు ఒక ప్రకటనలో కోరారు.

## కాకర్ల నందు ఎంఆర్ పిఎస్ జెండా ఆవిష్కరణ



**అర్ధవీడు, పెన్ పవర్, జూలై 7**

ఎంఆర్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్ పిఎస్ ఉద్యమం నేటి తో 31 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రకాశం జిల్లా అర్దవీడు మండలం కాకర్ల నందు గ్రామం నందు సోమవారం ఎంఆర్ పిఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పద్మశ్రీ మంద కృష్ణా మాదిగ జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్ర్యమంలో గిద్దలూరు నియోజక వర్గ ఎంఆర్ పిఎస్ ఇన్చార్జ్ చల్లగాలి. విజయ్ కుమార్ మాదిగ , ఎంఆర్ పిఎస్ సీనియర్ నాయకులు అర్థవీడు మండల అధ్యక్షులు ధనరాజ్ మాదిగ, ఎంఈఎఫ్ జిల్లా బాధ్యులు పానుగంటి విల్సన్ మాదిగ, తదితర నాయకులు , మాదిగ యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## సమ్మె నోటీసు అందజేసిన ఎల్ఐసీ ఏజెంట్లు



**కనిగిరి ఆర్సీఇంచార్జ్ పెన్ పవర్ జూలై 7**

ఈనెల 9వ తేదీన చేపట్టిన అఖిలభారత సమ్మెలో భాగంగా ఎల్ఐసీ ఏజెంట్లు కూడా సమ్మె చేస్తున్నట్లు సమ్మె నోటీసులు కనిగిరి శాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ జివి సాయికుమార్ కు సోమవారం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసీ లో ప్రవేశపెట్టిన సంస్కరణలకు వ్యతిరేకంగా, మరియు కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ గా మార్చిన దానికి వ్యతిరేకంగా, ఈ సమ్మెలో పాల్గొంటున్నట్లు ఎల్ఐసి ఏఓఐ యూనియన్ (సిఐటియు) జోనల్ కమిటీ సభ్యులు సీఎం కొండయ్య అన్నారు. కార్యక్రమంలో పి మహేష్ , కే అనూక్ , కైపు వెంకటేశ్వర రెడ్డి , వై బ్రహ్మయ్య, బషీర్, రాజశేఖర్ రెడ్డి, ఎస్ తిరుపతిరెడ్డి, యువి రమణ , మండే వెంకట కొండారెడ్డి, సైకం మాల్యాద్రి రెడ్డి తదితరులు ఉన్నారు.

## వైసిపి ఇన్చార్జి రాంబాబు కు కృతజ్ఞతలు తెలిపిన బట్టగిరి



**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూలై 7**

రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ జాయింట్ సెక్రెటరీ గా నియమితులైన బట్టగిరి తిరుపతి రెడ్డి సోమవారం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి అన్నా రాంబాబు ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు కు బట్టగిరి తిరుపతి రెడ్డి పూల మాలలు వేసి సన్మానించారు. అనంతరం బట్టగిరి మాట్లాడుతూ తనను రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గా నియమించేందుకు కృషి చేసిన అన్నా రాంబాబు కు కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఎంతో అభిమానం,నమ్మకంతో పెద్ద బాధ్యతను అప్పుజెప్పిన పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటానని, అలాగే పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బాలమురళీకృష్ణ,మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి చెంచిరెడ్డి, మాజీ జడ్పీటీసీ జవ్వాజి రంగారెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహానేత జయంతిని విజయవంతం చేద్దాం

**అన్నా రాంబాబు**



**మార్కాపురం ఆర్.సి ఇంచార్జి పెన్ పవర్ జూలై 7**

వైయస్సార్ జయంతి సందర్భంగా నియోజకవర్గంలో మంగళవారం ఘనంగా నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైయస్సార్సీపి నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు కోరారు. ఈ సందర్భంగా మంగళవారం మార్కాపురం పట్టణంలోని గడియార స్తంభం దగ్గర వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఆయన నివాళులు అర్పించనున్నారు. అనంతరం తూర్పు వీధిలోని వైయస్సార్ విగ్రహం దగ్గర అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాలకు పట్టణంలోని నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ నాయకులు వైయస్సార్ అభిమానులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

## కనీస వేతనం 26,000 ఇవ్వాలి





దొనకొండ జులై 7 పెన్ పవర్ : మండల సి.ఐ.టి.యు. కార్యదర్శి చిరుపల్లి. అంజయ్య ఆధ్వర్యంలో ఏపీ. వెలుగు విఓఏ యునిమేటర్స్ ఉద్యోగులు దొనకొండ మండల ఏపీఎం గుడిమెట్ల.వెంకటేశ్వర్లు గారికి జులై 9న జరగబోయే సారవధిక సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, వివో ఏ ల కాలపరిమితి సర్క్యులర్ రద్దు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, అక్రమ తొలగింపులు, రాజకీయ వేధింపులు ఆపాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు దేశ వ్యాప్తంగా జులై 9న జరుగుతున్న సమ్మెలో విఓఏ అందరూ పాల్గొంటారని దొనకొండ మండల ఏపీఎం గుడిమెట్ల. వెంకటేశ్వర్లు కి తెలియజేయడం జరిగింది. వివో ఎలా ఉపాధి దెబ్బతీసే మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని,వేతనాలు పెంచాలని, బకాయి వేతనాలు చెల్లించాలని, పని భద్రత కల్పించాలని కోరుచున్నారు. రాష్ట్రంలో 28 వేల మంది ఈఓఏలు పొదుపు సంఘాల మహిళలకు దీర్ఘకాలంగా సేవలు అందిస్తున్నారు. కాల పరిమితి సర్క్యులర్ రద్దు కోసం, ఉద్యోగ భద్రత కోసం, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, జెండర్ పేరుతో తొలగింపులు ఆపాలని తదితర డిమాండ్ల సాధనకై ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తున్నాము. తెలుగుదేశం ప్రభుత్వం కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. సర్క్యులర్ ని రద్దు చేసి ఈవో ఎలా ఉపాధిని కాపాడాలని, వేతనాలు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కార్మిక హక్కులకు భంగం కలిగించే విధంగా ఉన్న లేబర్ కోడ్స్ రద్దు కోసం కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు జులై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో వివో ఏ లు అందరూ పాల్గొంటారని తెలియజేస్తున్నాం.

**డిమాండ్స్...:**

1. లేబర్ కోర్స్ రద్దు చేయాలి, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేట్ కర్ణ ఆపాలి.
2. కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలి, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి.
3. కనీస వేతనం చట్టం26 వేల రూపాయలు అమలు చేయాలి,
4. బకాయి వేతనాలు చెల్లించాలి, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి. ఏ సాంకేతిక కారణాల వల్ల ఉన్న బకాయిలు, బి. ఇతర కారణాలతో మధ్యలో ఆగిన వేతనాలు, సి 2019 నుండి రిజిస్టర్ అయిన వివో ల, వివో ఎలా బకాయిలు వెంటనే చెల్లించాలి.
5. అక్రమ తొలగింపులు, రాజకీయ వేధింపులు ఆపాలి.
6. కోర్టు ఉత్తర్వులు (స్టే ) అమలు చేయాలి, ఆన్లైన్ సైట్లో మార్పులు చేయాలి.
7. నిబంధనలకు విరుద్ధంగా తొలగించిన వివో ఏ లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి.
8. మొబైల్స్, సిమ్ కార్డ్స్ ఇవ్వాలి, రీఛార్జి చేయించాలి.
9. స్వాలంబన అమౌంటును పొదుపు మహిళలకు తిరిగి చెల్లించాలి.
10. గ్రూప్ ఇన్సూరెన్స్ అమలు చేయాలి. ఈ డిమాండ్స్ తో కూడిన సమ్మె నోటీసును, కుందుర్తి కరుణ, అనురాధ, విజయలక్ష్మి, అయినవోలు. అరుణ, చిరుగురి రఫిక, జయశ్రీ, గంగమ్మ, గార్లపాటి సౌజన్య,నారాయణమ్మ, రమాదేవి తదితరులు కలసి దొనకొండ మండల ఎపిఎం గారికి సమ్మె నోటీసు ఇవ్వటం జరిగింది.

## విద్యార్థులకు బోధన సామాగ్రి పంపిణీ



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 7**

మండలంలోని రెడ్డిగారికొత్తపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి హరిబాబు ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు చల్లా మాల్యాద్రి కుమారులు మనోజ్, మధు సొంత నిధులతో నోట్సులు, జామెంట్రి బాక్స్ ,పెన్స్, ఇతర సామగ్రి ఉచితంగా సోమవారం పంపిణి చేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి హరిబాబు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బోధన సామాగ్రి పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులను అభినందించారు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయం చేస్తామని తెలిపారు ఈ కార్య క్రమంలో చావా సుబ్బయ్య, ఉపాధ్యాయురాలు ఆర్ వి సౌజన్య,విద్యాకమిటి చైర్మన్ రాజేశ్వరి,దాతలు మనోజ్,మధు, తల్లి తండ్రులు ,సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## కంచర్ల రామయ్యకు నివాళులు

**సియస్ పురం, పెన్ పవర్ జులై 7**

కందుకూరు పట్టణానికి చెందిన ప్రముఖ విద్యావేత్త ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజి అధినేత దివంగత కంచర్ల రామయ్యకు ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్ భాష వారి సోదరులు షేక్ ఖలీలు సోమవారం కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం వారి తనయుడైన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ని కలిసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



# విద్యార్థులు మాదకద్రవ్యాలపై అవగాహన కలిగి ఉండాలి పామూరు సీఐ భీమా నాయక్



**సి ఎస్ పురం,పెన్ పవర్ జులై 7**

మాదక ద్రవ్యాల పై విద్యార్థిని విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం బీమా నాయక్ అన్నారు. మండలంలోని చింతపూడి నాగులవారం గ్రామంలోని సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు సిఐ ఎం బీమా నాయక్ ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వినియోగం ఎంత ప్రమాదకరమో వివరించారు. పొగాకు, గంజాయి, డ్రగ్స్ మన ఆరోగ్యాన్ని, చదువు, జీవిత లక్ష్యాలను నాశనం చేస్తాయని విద్యార్థులకు గుర్తు చేశారు. అలాగే క్రమశిక్షణతో మెలగాలని, కష్టపడి చదువుకోవడం ద్వారా మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చని సూచించారు. నేటి యువత ఎక్కువగా ఫోన్, ఇంటర్నెట్ మీద మోజు చూపడం వల్ల వాటి దుష్ఫలితాలను కూడా వివరించారు. ఏకాగ్రతతో చదువు, గుడ్ టచ్- బ్యాడ్ టచ్ వంటి అంశాలపై విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూదాల డేవిడ్, సర్పంచ్ వసంత కుమార్ రాజు, డీలర్ గురు కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య ప్రముఖులు ఓరుగంటి రామకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

**కావలి పెన్ పవర్ జూలై 7**

కావలి పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు మరియు పట్టణ ఆర్యవైశ్య ఉపాధ్యక్షులు ఓరుగంటి రామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా కావలి పట్టణము మరియు నియోజకవర్గ ప్రాంత తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రముఖులు ఆర్యవైశ్య ప్రముఖులు వస్త్ర వ్యాపారస్తులు అధిక సంఖ్యలో తణుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆర్యవైశ్యులు ఓరుగంటు రామకృష్ణ మాట్లాడుతూ, నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# పనిచేసే వారికే పదవులు ఇస్తాం

**- మంత్రి నారా లోకేష్ - ఎంతోమంది కార్యకర్తల త్యాగాల ఫలితమే ఈరోజు మన అధికారం**

**- నిర్ణయాల్లో తప్పులుంటే సరిదిద్దుకుంటాం... వినడానికి సిద్ధంగా ఉన్నాం**

**- నెల్లూరు ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత నారా లోకేష్ - టీడీపీ బ్రాండ్ కార్యకర్తలే - ఎంపీ వేమిరెడ్డి**

**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు జూలై 7**

తెలుగుదేశం పార్టీలో పనిచేసే వారికి, కష్టపడేవారికే పదవులు ఇస్తామని, ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తిలేదని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. కేడర్ ను బలోపేతం చేసేందుకు కార్యక్రమాలు రూపొందిస్తున్నామని, గతంలో మాదిరి మరోసారి నష్టపోవడానికి సిద్ధంగా లేమన్నారు. నాలుగు నెలలకోసారి యావత్ కేడర్ ప్రజల్లోకి వెళ్లేలా కార్యక్రమాలను రూపొందిస్తున్నామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. నెల్లూరు అనిల్ గార్డెన్స్ లో జరిగిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... గతంలో జరిగిన పొరపాటు మళ్లీ జరగనీయద్దు, తప్పులు జరిగితే సరిదిద్దుకుంటాం. చంద్రబాబు కూడా చెబితే వింటారు, నాలుగోసారి సిఎం అయినా వినడానికి సిద్ధంగా ఉన్నారు. కార్యకర్తల అభీష్టం మేరకు ఈ నెలాఖరులోగా ఏఎంసీలు, దేవాలయ కమిటీలు పూర్తి చేస్తాం. కోటి మంది సభ్యులు గల అతిపెద్ద కుటుంబం తెలుగుదేశం పార్టీ. సొంత కార్యకర్తలను కారుకింద తొక్కేసిన నేత రాష్ట్రంలో ఉన్నారు. కనీసం ఇంటికి వెళ్ళి పరామర్శించడానికి కూడా జగన్ కి మనస్సు రాలేదు. అదే

చంద్రబాబు కందుకూరు వెళ్లినపుడు తొక్కిసలాట జరిగితే ఇంటింటికీ వెళ్లి క్షమాపణ చెప్పారు. మనకి వాళ్లకు వ్యత్యాసం అదే. ఈరోజు మన అధికారం వెనుక ఎంతోమంది త్యాగాలు దాగి ఉన్నాయి. బాబు ని 53రోజులు జైలుకు పంపి వేధించారు, పోలీసులు నాపై ఎన్నో తప్పుడు కేసులు పెట్టారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే ఆలోచించి ముందుకు సాగాలని నిర్దేశం చేశారు.

**ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి**

యువగళం పాదయాత్రలో చాలామంది నాతో నడిచారు, మార్పు నెల్లూరు నుంచే మొదలైంది, పాదయాత్రలో ప్రధానంగా నన్ను పనిచేసిన వారిని గుర్తించాలని కోరారు, సభ్యత్వం, మన టిడిపి వంటి పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించిన ఉత్తమ కార్యకర్తలతో గత ఏడాదికాలంగా సమావేశమవుతున్నా. నాయకులు కార్యకర్తల స్వరం వినాలి, కార్యకర్తే అధినేత అని నమ్మి వారికి పెద్దపీట వేస్తున్నాం. 2013 నుంచి పార్టీలో నేను క్రియాశీలకంగా ఉన్నా, ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతోపాటు పార్టీ కార్యక్రమాలన్నీ ప్రతి కార్యకర్త డోర్ టు డోర్ వెళ్లాలి. ప్రతిపక్షంలో ఉండగా టెక్నాలజీతో జోడించి కార్యక్రమాలు నిర్వహిస్తే ఫలితాలు వచ్చాయి. గత ఏడాది కాలంలో సభ్యత్వం తర్వాత సుపరిపాలన %--% తొలి అడుగు కార్యక్రమం మాత్రమే ఇచ్చాం. కార్యకర్తలంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములై కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. మంత్రివర్గంలో 17మంది కొత్తవాళ్లు ఉన్నారు, అయినా మంత్రులందరం తరచూ కూర్చొని క్షేత్రస్థాయి సమస్యలు తెలుసు కుంటున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.










**టిడిపికి బ్రాండ్ కార్యకర్తలే - ఎంపీ వేమిరెడ్డి**

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. నారా లోకేష్ జెండా మోసే కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటారని, టిడిపికి బ్రాండ్ కార్యకర్తలేనని చెప్పారు. తెలుగు జాతి ఉన్నంత వరకు పార్టీకి ఎలాంటి ఢోకా లేదన్నారు. ఈ రోజు కార్యకర్తలుగా ఉన్నవారు.. రేపు నాయకులుగా ఎదగడం తెలుగుదేశం పార్టీలోనే సాధ్యమని, కార్యకర్తలను పలకరించి వారి సమస్యలను పరిష్కరించేందుకు ఈ సమావేశం ఉపయోగపడుతుందన్నారు. కార్యకర్తలు ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలని చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతంగా జరుగుతోందని, కార్యకర్తలు ప్రజలతో మమేకం అవడానికి ఈ ఇంటింటి ప్రచారం ఉపయోగపడుతుందన్నారు. ఉదయగిరిలో ఇంటింటి ప్రచారంలో తీసుకువచ్చిన విద్యుత్ సమస్యకు ఆయన పరిష్కారం చూపడాన్ని సభలో ప్రస్తవించారు. సమావేశంలో మంత్రులు పొంగూరు నారాయణ, ఎన్ఎండి ఫరూక్, జిల్లా టిడిపి అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తదితరులు మాట్లాడారు.

# శిథిలావస్థలో వేడాం గ్రామంలో వంతెన







**శ్రీ కాళహస్తి పెన్ పవర్, జులై 7**

శ్రీకాళహస్తి పట్టణం నుండి వేడం గ్రామం మీదుగా తిరుపతికి వెళ్ళే ప్రధాన రహదారిపై ఉన్న వంతెన ప్రమాదకరమైన స్థితిలో ఉంది. ఈ వంతెన అత్యంత శిథిలావస్థకు చేరుకుని, ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం పొంచి ఉంది. కావున, సంబంధిత అధికారులు వెంటనే అత్యవసర చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రతిరోజూ శ్రీకాళహస్తి, వేడం మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తమ రోజువారీ కార్యక్రమాల నిమిత్తం ఈ మార్గంలో అధిక సంఖ్యలో ప్రయాణిస్తుంటారు. వ్యాపార, ఉద్యోగ, వ్యవసాయ, విద్యా సంబంధిత అవసరాల కోసం ఈ రహదారిని ఉపయోగించుకునే వారి సంఖ్య చాలా ఎక్కువ. ఈ వంతెన కూలిపోతే, ప్రయాణికులకు తీవ్ర ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉంది. అంతేకాకుండా, రవాణా వ్యవస్థకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఈ ప్రాంతంలోని వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఈ రహదారి చాలా ముఖ్యమైనది. వంతెన కూలిపోతే రైతులకు తీరని నష్టం వాటిల్లుతుంది. కాబట్టి, సంబంధిత అధికారులు ఈ విషయాన్ని గంభీరంగా పరిగణలోకి తీసుకొని, వంతెన మరమ్మత్తులు లేదా పునర్నిర్మాణం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలి. ప్రజల భద్రతను ప్రథమ ప్రాధాన్యతగా తీసుకోవాలి. ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకుంటే ప్రయోజనం ఉండదు. అందువల్ల, ముందు జాగ్రత్త చర్యగా వెంటనే స్పందించాలి.

# మొహరం వేడుకలలో పాల్గొన్న కాశీనాథ్

**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పవర్ జులై 7**

మార్కాపురం పట్టణం, కొనకనమిట్ల, తుమ్మలచెరువు, పలు ప్రాంతాల్లో మొహరం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, దుగ్గి రామిరెడ్డి, బెల్లంకొండ గోపి, కంబం వెంకట రమణ, బట్టగిరి మురళీధర్ రెడ్డి, ఈర్ణపాటి సుబ్బారావు మరియు తదితరులు పాల్గొన్నారు.







# జీవితంలో సవాళ్లను స్వీకరించినప్పుడే లక్ష్యానికి చేరువవుతాం

## మంత్రి నారా లోకేష్




















**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు జూలై 7:**

జీవితంలో సవాళ్లను స్వీకరించినప్పుడే లక్ష్యానికి చేరువ అవుతామని రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ అన్నారు. సోమవారం నెల్లూరు నగరంలో ఆధునికరించిన వి ఆర్ సి పాఠశాలను మంత్రి లోకేష్ ప్రారంభించారు. అనంతరం మంత్రి నారాయణ, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వెంట రాగా పాఠశాల మొత్తం కలియతిరిగారు. డిజిటల్ తరగతి గదులను, రోబోటిక్ ల్యాబ్, హైడ్రోఫోలిక్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, వివిధ రకాల ఆట వస్తువులతో కూడిన ఆట స్థలాన్ని మంత్రి సందర్శించారు. ఉపాధ్యాయులను, ఆయాలను సైతం ఆత్మీయంగా పలకరించి వారితో ఫోటోలు దిగారు. విద్యార్థులతో కలిసి సరదాగా క్రికెట్, వాలీబాల్ ఆటలాడారు. అనంతరం వీఆర్సీలో నూతనంగా అడ్మిషన్లు పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మంత్రి లోకేష్ మాట్లాడుతూ 150 ఏళ్ల విఆర్సి పాఠశాల గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఆనవాళ్లుగా మిగిలితే, పట్టుదల, క్రమశిక్షణకు మారుపేరైన మంత్రి నారాయణ అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఇతరులు అసూయపడే రీతిలో అధునాతన వసతులతో తీర్చిదిద్దిన ఎన్ సి సి గ్రూపును, మంత్రి నారాయణ కుమార్తె షరణి ని అభినందించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాల ముందు అడ్మిషన్లు ముగిశాయి, సీట్లు లేవనే బోర్డు చూస్తేనే విద్యామంత్రిగా తనకు సంతృప్తి కలుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి ఒక తరగతికి ఒక టీచరు ఉండే విధంగా రాష్ట్రంలో 9600 పాఠశాలను ఏర్పాటు చేశామన్నారు. విలువలతో కూడిన సమాజ నిర్మాణ%ళి%లో భాగంగా చాగంటి వారి రచనలను పుస్తకాలలో పొందుపరిచామన్నారు. ఉపముఖ్యమంత్రి తరచుగా చెప్పే చెట్లను నాటాలి, వాటిని కాపాడాలనే ఉద్దేశంతో పిల్లలకు చెట్ల విలువను తెలియజేస్తూ వారికి గ్రీన్ పాస్ పోర్ట్ అందజేస్తామన్నారు. జీవితంలో సవాళ్లను స్వీకరించినప్పుడే లక్ష్యానికి చేరువవుతామని, అందుకు ఉదాహరణగా తాను ఎంచుకున్న మంగళగిరి నియోజకవర్గం, అలాగే విద్యా శాఖ బాధ్యతలను స్వీకరించటం వంటి వాటిని గుర్తు చేశారు. విద్యా శాఖను బలోపేతం చేసి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలనే తపనతోనే పవిత్రమైన బాధ్యతలు స్వీకరించానన్నారు. సంవత్సరానికి రెండుసార్లు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్ తప్పనిసరి విద్యార్థినీ విద్యార్థులు చదువులో ఏ స్థాయిలో ఉంటున్నారో, అలాగే ఇంటా బయట వారి ప్రవర్తన, ఆటపాటలు, తదితర అన్ని విషయాలపై తల్లిదండ్రులకు అవగాహన కలిగించేందుకు పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు ఉపయోగపడతాయన్నారు. సంవత్సరానికి రెండుసార్లు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు.

**చిన్నారి యాచకులను దత్తత తీసుకుని చదివిస్తా**

వి ఆర్ సి పాఠశాలలో తమకు చదువు చెప్పించాలని గత శనివారం కమిషనర్ ను అభ్యర్థించిన చిన్నారులు పెంచలయ్య, వెంకటేశ్వర్లు లను ప్రత్యేకంగా వేదిక పైకి పిలిపించి వారికి అడ్మిషన్ కల్పించడమే కాకుండా వారిని వ్యక్తిగతంగా దత్తత తీసుకొని చదివిస్తానన్నారు.



రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్థికవ్యవస్థను అస్తవ్యస్తం చేసి విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించిందని, అందుకు నిదర్శనమే విఆర్ హైస్కూల్ యని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీ మేరకు గత ప్రభుత్వం మూసేసిన విఆర్ హైస్కూల్‌ను ఆధునీకరించి మళ్లీ తమ ప్రభుత్వ హయాంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన పి4 కార్యక్రమంలో భాగంగా ఎన్‌సిసి అధినేత రాజు, తన కుమార్తె షరణి ముందుకొచ్చి పాఠశాల అభివృద్ధికి కృషిచేశారని కొనియాడారు. ఎన్నికల ముందు నెల్లూరుసిటీలో 94వేల ఇళ్లు ఉంటే 84వేల ఇళ్లను డోర్ టు డోర్ తిరిగానని, మురికివాడల్లో నిరుపేదల కష్టాలు స్వయంగా చూసి, వారి కోసం ఏదైనా చేయాలనే సంకల్పంతోనే విఆర్ హైస్కూల్‌ను తిరిగి ప్రారంభించి ఆ నిరుపేద బిడ్డలకు అడ్మిషన్స్ కల్పించినట్లు చెప్పారు. తాను ఇదే హైస్కూల్‌లో 6 నుంచి డిగ్రీ వరకు చదివానని, ఇక్కడే అధ్యాపకునిగా పనిచేశానని, అప్పట్లో 6800మంది విద్యార్థులు చదువుకునేవారని ఆనాటి జ్ఞాపకాలను మంత్రి నారాయణ గుర్తుచేశారు. ఈ స్కూల్ పున: ప్రారంభానికి సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే అనుమతులు మంజూరు చేసి గొప్ప స్కూల్‌గా మార్చేందుకు సహకరించారని, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరులో పుట్టి బాగా స్థిరపడిన ప్రతిఒక్కరూ కూడా పి4 కార్యక్రమంలో భాగస్వామ్యులై పాఠశాలల అభివృద్ధికి, పేదల అభ్యున్నతికి ముందుకు రావాలని ఈ సందర్భంగా మంత్రి నారాయణ పిలుపునిచ్చారు.

రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్ మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన మాతృభూమికి సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో మంత్రి నారాయణ పేదవిద్యార్థుల కోసం



ఉన్నతంగా విఆర్ హైస్కూల్‌ను తీర్చిదిద్దారని కొనియాడారు. విఆర్ హైస్కూల్ అభివృద్ధికి సహకరించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో మెగా డిఎస్సీ నిర్వహించి 16వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి లోకేష్‌బాబు చర్యలు తీసుకున్నారన్నారు. ప్రజలకిచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. కష్టజీవులు, పేదల కోసం నిర్మించిన ఈ పాఠశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు.

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారని, అందులో భాగమే ఈ విఆర్ హైస్కూల్ అని మంత్రి ఆనం అన్నారు. సుదీర్ఘ చరిత్ర గల విఆర్ హైస్కూల్‌కు సుమారు 45 సంవత్సరాలుగా తమ కుటుంబం మేనేజ్‌మెంట్ బోర్డులో పనిచేసి పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం పేద మధ్యతరగతి వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసిందన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విఆర్ హైస్కూల్‌కు పూర్వవైభవం తీసుకొచ్చేందకు కృషి చేశారన్నారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యావ్యవస్థలో నూతన సంస్కరణలు తీసుకు వచ్చి మంత్రి నారా లోకేష్



విశేష కృషిచేస్తున్నారని తెలిపారు. లోకేష్‌బాబు ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్రంలో లీప్ (లెర్న్ ఎక్సలెన్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) కార్యక్రమాన్ని చేపట్టి విద్యార్థుల విద్యాప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నారని కొనియాడారు. విద్యాశాఖ మంత్రిగా విద్యకు సంబంధించి ప్రతి విషయం పై లోకేష్‌బాబు ప్రత్యేకదృష్టి పెట్టారన్నారు. పేద విద్యార్థులు కూడా నాణ్యమైన విద్యా ప్రమాణాలతో గొప్పగా ఎదగాలని, మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలనే గొప్ప సంకల్పంతోనే మంత్రి నారాయణ విఆర్ హైస్కూల్‌ను తీర్చిదిద్దారని చెప్పారు. తల్లిదండ్రులు కూడా ఇటువంటి అవకాశాన్ని వినియోగించుకొని, పిల్లలపై ప్రత్యేక శ్రద్ధపెట్టి చదివించాలని, వారు మంచి పౌరులుగా ఎదిగేందుకు తమవంతు కృషి చేయాలని ఎంపీ వేమిరెడ్డి పిలుపునిచ్చారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ విఆర్ హైస్కూల్ ప్రారంభంతో నెల్లూరు నగరంలో ఒక అద్భుతం సాక్షాత్కారమైందన్నారు. తాను విద్యాభ్యాసం చేసిన విఆర్‌హైస్కూల్‌ను ఆధునీకరించి ప్రారంభించడం తనకు మరపురాని, మధురమైన జ్ఞాపకంగా మిగిలిందన్నారు. పేదలకు ఈ పాఠశాల ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇదే విధంగా విఆర్ కళాశాలను తీర్చిదిద్దాలని మంత్రులు నారా లోకేష్, నారాయణకు శ్రీధర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, జిల్లా కలెక్టర్ ఆనంద్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగరాయకొండలో రైల్వే బ్రిడ్జి నిర్మిస్తాం


## - సంపద సృష్టితో సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి

## - మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 07**

జగన్ చేసిన అప్పులు తీర్చుకుంటూ సంపద సృష్టితో సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులెత్తిస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు ప్రకాశం జిల్లా సింగరాయకొండలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.27 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని, దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా ప్రజలకు సంక్షేమం అందిస్తున్నాం అన్నారు. ఇనాం భూముల సమస్య పరిష్కారానికి మంత్రివర్గ ఉపసంఘం నియమించడం జరిగిందని తెలిపారు. సింగరాయకొండలో రైల్వే బ్రిడ్జి నిర్మిస్తామని కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమం ప్రజలకు కనిపిస్తున్నా వైసీపీ నేతలకు కనపడకపోవడం సిగ్గుచేటన్నారు. జగన్ మాట్లాడితే ప్రభుత్వాన్ని రీ కాల్ చేయాలంటున్నారని, జగన్ నే రీకాల్ చేసేందుకు వైసీపీ క్యాడర్ సిద్ధంగా ఉందన్నారు. ఎవరైనా చనిపోతే తప్ప జగన్ బయటకు రావడం లేదని, ఆయనకు అదేం రోగమో అర్థం కావడం లేదని అన్నారు. జగన్ పరామర్శల పేరుతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారని, బెట్టింగ్ తో చనిపోయిన వారి పరామర్శకు వెళ్లి ముగ్గురిని బలి తీసుకున్నారని అన్నారు. శవ రాజకీయాలు చేయడానికి జగన్ కి శవాలు కావాలి, మాకు అభివృద్ధి కావాలని అన్నారు. ఏడాదిలోనే ప్రజలకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేశామని, కూటమి ప్రభుత్వాన్ని ప్రజలంతా నిండు మనస్సుతో ఆశీర్వదిస్తున్నారని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.





## వైయస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 7**

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలను స్థానిక వైసీపీ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు పాలగుళ్ళ మల్లికార్జున రెడ్డి తెలిపారు. మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను విజయవంతం చేయాలని మల్లికార్జునరెడ్డి కోరారు.

## ప్రజా సేవకుడు తహశీల్దార్ చిరంజీవి





**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జులై 7**

మార్కాపురం మండలంలో తహశీల్దార్ చిరంజీవి చేసిన సేవలను గుర్తిస్తూ మార్కాపురం మండల రిటైర్డు ఉద్యోగ సంఘం సభ్యులు ఆయనకి ఘన సన్మానం చేశారు. మార్కాపురం మండల రిటైర్డు ఉద్యోగ సంఘం సభ్యులు సోమవారం రిటైర్డు ఉద్యోగుల సంఘం భవనంలో ఎమ్మార్వో చిరంజీవికి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో తహసిల్దార్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఎన్నో సంవత్సరాల కాలం నుండి పరిష్కారం కానీ సమస్యలకు పరిష్కారం చూపడం అభినందనీయమన్నారు. ఆయన ఉద్యోగ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పేద ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పొదిలిలో వైభవంగా మొహరం పండుగ వేడుకలు





**పొదిలి, పెన్ పవర్, జూలై 7**

పొదిలిలో మొహరం పండుగ వేడుకలు వైభవంగా జరిగాయి పండుగ చివరి రోజైన షహదత్ కార్యక్రమం ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో భాగంగా స్థానిక పడమటిపాలెం, తూర్పు పాలెం లకు చెందినపీర్ల మిలాఖత్ కార్యక్రమం సోమవారం సాయంత్రం పట్టణంలో ఎంతో వైభవంగా జరిగింది ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు ముస్లిం వర్గాలతో పాటు ఇతర మతాలకు చెందిన వారు కూడా అధిక సంఖ్యలో పాల్గొని తమలపాకులను వేద చల్లి తమ భక్తి ప్రవృత్తులను చాటుకున్నారు మతసామరస్యానికి ప్రతీకగా ప్రతి ఏటా జరిగే మొహరం పండగ ఈసారి కూడా అన్ని వర్గాల సామరస్యంతో అట్టహాసంగా జరిగింది అలాగే మొహరం పండుగలో భాగంగా ఆదివారం రాత్రి స్థానిక పీర్ల చావడి వద్ద ఏర్పాటుచేసిన అగ్నిగుండంలో పేర్లను పట్టుకుని నడిచే కార్యక్రమం జరిగింది మొహరం పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వెంకటేశ్వర్లు నేతృత్వంలో పొదిలి ఎస్సై వివేమనతోపాటు సర్కిల్ పరిధిలోని పోలీసు సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు.

# చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి అన్ని విధాలా సాధ్యం

## మండల తెలుగుదేశం నాయకుల స్పష్టం





**పొదిలి, పెన్ పవర్, జూలై 7**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వం లోని ప్రభుత్వం తోనే రాష్ట్ర అభివృద్ధి అన్ని విధాల సాధ్యపడుతుందని మండల తెలుగుదేశం నాయకులు స్పష్టం చేశారు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం వారు పట్టణంలోని బూత్ నెంబర్ 226 లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అక్కడ ఇంటింటికి తిరిగి రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వముగా చెప్పారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ఘనత చంద్రబాబు ప్రభుత్వానికి దక్కుతుందని వారు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో పొదిలి ఏఎంసి చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సా, మాజీ సర్పంచ్ డాక్టర్ స్వర్ణ గీత, సీనియర్ తెలుగుదేశం నాయకులు కాటూరి వెంకటనారాయణ బాబు, మండల తెలుగుదేశం అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, సీనియర్ తెలుగుదేశం నాయకులు ఆవులూరి ఎల్లమంద, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, మహిళా నాయకురాలు షేక్ మెహరున్నీసా బేగం తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఈ నెల 10న కరేడుకు సిపిఐ రామకృష్ణ రాక



**కందుకూరు పెన్ పవర్, జూలై 7:**

ఈ నెల 10 న ఉలవపాడు మండలంలోని కరేడుకు గ్రామానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రానున్నట్లు రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు వి. హనుమారెడ్డి తెలిపారు. కందుకూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండో సోలార్ కంపెనీ కి వ్యతిరేకంగా కరేడు రైతులు చేస్తున్న ఉద్యమానికి మద్దతుగా సిపిఐ రామకృష్ణ కరేడులో రైతులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలను తెలుసుకుంటారన్నారు. 8400 ఎకరాలలో మూడు పంటలు పండుతూ కరేడు చుట్టుపక్కల ప్రాంతవాసులందరికీ అన్నం పెడుతున్న రైతుల భూములను ఇండో సోలార్ కంపెనీకి అప్పగించే ప్రయత్నం విరమించుకోవాలని లేనిపక్షంలో రైతుల పక్షాన సిపిఐ తరఫున ఉద్యమ కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుంది అని ఆయన అన్నారు. సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పి మాలకొండయ్య మాట్లాడుతూ కరేడు గ్రామ రైతులు ముక్తకంఠంతో సోలార్ వద్దు మా పొలాలు మాకు ముద్దు అంటూ గ్రామ సభలో సైతం పొలాలు ఇవ్వటానికి తిరస్కరించారని అన్నారు. అయినా ప్రభుత్వ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు మౌనంగా ఉండటం వెనక మర్మం ఏమిటో అర్థం కాని ప్రశ్నగా మిగిలిందని ఆయన అన్నారు. కరేడు గ్రామంలో ఇండో సోలార్ కంపెనీ ఏర్పాటు కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టకపోతే కరేడు గ్రామ రైతులతో కలిసి సిపిఐ పోరాటం సాగిస్తుందని ఆయన హెచ్చరించారు. ఈనెల 10వ తేదీన కరేడులో రైతులతో ముఖాముఖి మాట్లాడేందుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ కరేడు గ్రామానికి రావడం జరుగుతుందని కరేడు పంచాయతీలోని ప్రతి ఒక్కరు ఈ ముఖాముఖికి హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.తిరుపతి రావు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకార కుటుంబానికి ఆర్థిక సహాయం

**కందుకూరు పెన్ పవర్,జూలై 7**



పట్టణంలోని జనార్ధన కాలనీలో నివాసం ఉంటున్న మత్స్యకారుల మహిళ, పోతురాజు లక్ష్మీ కాంతమ్మ మృతి చెందారు. మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు కొంగల నాగరాజు సూచన మేరకు సంఘంలోని సభ్యులు కలిసి లక్ష్మీ కాంతమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. ఆమె కుటుంబానికి మత్స్యకార సంఘం తరపున మట్టి ఖర్చులకు పది వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ముత్తరాశి మత్స్యకారులు కందుకూరు పట్టణ ప్రాంతంలో నివాశం ఉంటూ అనుకోని పరిస్థితులలో మృతి చెందిన యెడల మత్స్యకారుల సంఘం తరుపున సహాయంగా వారికి అండగా వుంటామని మత్స్యకారుల సంఘం పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘం సభ్యులు మోసంగి కోటేశ్వరరావు, గుబ్బరబోయిన రామరాజు, 12వ వార్డు టిడిపి అధ్యక్షుడు మోసంగి ప్రసాద్, బాలిబోయిన బాలాజీ, యలనాటి శివ, పంది రామారావు, మోహనరావు, నవీన్, రాజ్యలక్ష్మి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎనిబెర వారి వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే అన్నా



**మార్కాపురం రూరల్ పేన్ పవర్ జూలై 7**

మండలం చింతకుంట గ్రామంలో ఎనిబెర జాషువా,దివేనమ్మ కుమారుడు వివాహ వేడుకలో గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు ఆకాష్,మమత లను ఆశీర్వదించారు. నూతన దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో ఆయనతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## చింతకుంటలో ఆక్రమణ కు గురైన ప్రభుత్వ భూమి స్వాధీనం



**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జులై 7**

మార్కాపురం మండలం చింతకుంట సర్వే నెం.71లో ప్రభుత్వ కుంట భూమిలో ఆక్రమణకు గురైన 0.30 సెంట్ల ను ప్రభుత్వం స్వాధీన పరుచుకుంది. గతంలోనూ అక్రమ నిర్మాణం తొలగించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన ప్రభుత్వం, మరలా జరిగిన ఆక్రమణను జేసీబీ సహాయంతో తొలగించింది. ఆక్రమణకు పాలుపడ్డ బాదరయ్యపై ప్రభుత్వ అధికారులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఆక్రమణ తొలగింపు లో తహసీల్దార్ చిరంజీవి, సర్వేయర్ సంజీవయ్య, వీఆర్వో గాలిబు, గ్రామ సర్వేయర్ పాల్గొన్నారు.

## సమర్ధ పాలనకు సంకేతంగా సుపరిపాలనలో తొలి అడుగు

**కొనకనమిట్ల పెన్ పవర్ జులై 7**

ప్రభుత్వం ఇచ్చిన హామీలపై కట్టుబాటు ఉండి ప్రజల సంక్షేమానికి అంకితమై కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు.మండలంలోని వద్దిమడుగు గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి తొలి ఏడాదిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించి కర పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మై టీడీపీ యాప్ ద్వారా భూత్ ఇన్‌చార్జిలతో కలిసి కుటుంబాల వివరాలను నమోదు చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ పాలన రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభానికి గురిచేసినా, సీఎం నారా చంద్రబాబు నాయుడు తొలి ఏడాదిలోనే హామీలను అమలు చేయడంలో నిలదొక్కుకున్నారు అని అన్నారు.ఎన్నికల సమయంలో చెప్పినట్లు తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా డబ్బు,అన్నా క్యాంటీన్లు,ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు.ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,అన్నదాత సుఖీభవ పథకం మొదలవుతుందని అన్నారు.త్వరలోనే మార్కాపురాన్ని జిల్లా చేస్తామని,అదే విధంగా వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేయడానికి ఇంకా రూ.4000 కోట్లు అవసరమని త్వరలోనే పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ప్రజల ప్రాణాలను కాపాడుతున్న రక్తదాతలు ధన్యులు ఎమ్మెల్యే కావ్య

## ఘనంగా జరిగిన ప్రపంచ రక్తదాతల దినోత్సవాల ముగింపు సభ





కావలి పెన్ పవర్ - ( ఆర్సీ ఇంచార్జ్ ) జులై 7

నిస్వార్ధంగా సేవలు అందించేవారు ప్రజల హృదయాలలో నిలిచిపోతారని ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాలు -2025 ముగింపు కార్యక్రమం శ్రీనివాసం కల్యాణ వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గత సంవత్సరం రక్తదాన శిబిరాలు నిర్వహించిన సంస్థలు, రక్తదాన ప్రేరేపకులకు పురస్కారాలు, సాంస్కృతిక పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. నిబద్దత, నిజాయితీ, నిస్వార్ధతలతో పనిచేసేవారు ప్రజల హృదయాలలో నిలిచిపోతారని, కావలి పట్టణంలో రెడ్ క్రాస్, ఐయంఎ, రోటరీక్లబ్, టీం సేవియర్స్, సంయుక్త, అభయం, జన విజ్ఞాన వేదిక సంస్థలు తాము ప్రభుత్వపరంగా చేసే సంక్షేమ కార్యక్రమాలకు సమాంతరంగా సేవలు అందిస్తున్నాయని అభినందించారు. కావలి లాంటి చిన్న పట్టణంలో వేలాదిమంది రక్తదాతలు ఉండడంలో రెడ్ క్రాస్ పాత్ర ప్రముఖమైనదని అని అన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రతీ సంవత్సరం రక్తదాతల సమీకరణలో ప్రధమస్థానంలో నిలవడం తనకు కూడా గర్వకారణం అని ఆయన వివరించారు. కావలి రెడ్ క్రాస్ అధ్యక్షులు, ఆర్డీఓ యం వంశీకృష్ణ మాట్లాడుతూ, రెడ్ క్రాస్ సేవలను విస్తరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న రెడ్ క్రాస్ రాష్ట్ర కోశాధికారి పి రామచంద్రరాజు మాట్లాడుతూ, రాష్ట్రంలోని జిల్లా శాఖలతో పోటీ పడుతూ, కావలి సబ్ బ్రాంచ్ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పేదరిక నిర్మూలనలో భాగస్వామ్యం అవుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా వివిధ పాఠశాలల విద్యార్థులు తమ గాన, నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. సంయుక్త నృత్య కళా నిలయం వారు ప్రదర్శించిన లఘునాటిక, రక్తం దొరకక ప్రజలు పదే ఇబ్బందులను కళ్ళకు కట్టినట్లు చూపి ప్రేక్షకులను కంటతడి పెట్టించింది. ఈ కార్యక్రమంలో గత సంవత్సరం అత్యధికంగా రక్తసేకరణ శిబిరాలు నిర్వహించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ( ఐయంఎ ), అభయం, టీం సేవియర్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండోసోల్ సోలార్, వంటేరు వరదారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తదితరుల సంస్థల ప్రతినిధులు, యన్ టి ఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించిన గుత్తికొండ కిషోర్ బాబు, ఆవుల రామకృష్ణ, యం వి సిద్దు, ఆలా శ్రీనాథ్ తదితర 60 మంది రక్తదాన ప్రేరేపకులకు, వ్యక్తిగతంగా అధికసార్లు రక్తదానం చేసిన కండ్లగుంట మధుబాబు నాయుడు, ఆర్టీసీ రవికుమార్ తదితరులను జ్ఞాపిక, శాలువా తో ఎమ్మెల్యే చేతుల మీదుగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ వాకాటి విజయకుమార్ రెడ్డి, రోటరీ ఇంటర్నేషనల్ 3160 జిల్లా కార్యదర్శి డాక్టర్ కె మాధవరెడ్డి, ఐయంఎ కార్యదర్శి డాక్టర్ వి గోపి, కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు, పాలకమండలి సభ్యులు మద్దుల నరసింహారావు, గొట్టిపాటి మనోరమ, ఇలింద్ర శ్రీవాణి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, యన్ ప్రణీత్, డాక్టర్ పి శ్రీధర్, బెజవాడ ప్రసన్నకుమార్, జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, జి మురళీకృష్ణ గాయకులు యస్ రామచంద్రరావు, యస్ రమణయ్య, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లపై ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలి - సిపిఐ డిమాండ్



గూడూరు,పెన్ పవర్,జూలై 7

చిల్లకూరు మండలం రెట్టపల్లి గ్రామంలో జరిగిన సిపిఐ మండల మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి పి. మురళి రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రజలపై భారంగా మారిన స్మార్ట్ మీటర్ల అమలు విషయంలో చంద్రబాబు వైఖరి మారాల్సిన అవసరం ఉందని సూచించారు. గ్రామంలో ఎర్రజెండా ర్యాలీ నిర్వహించగా, రైతుల భూ సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని విమర్శించారు. సాగరమాల భూముల పంపిణీ, నక్కలవారి కండ్రిగ సమస్య, మరియు టైల్స్ పరిశ్రమ భూముల అంశాలను ఆయన ప్రస్తావించారు. ఉపాధి హామీ పథకంలో లొసుగులు, అధికారుల పెత్తనం, అసమానతలపై సిపిఐ నేతలు సిహెచ్ ప్రభాకర్, పెంచలయ్య, శశికుమార్ మాట్లాడారు.

## జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పాశిం



గూడూరు,పెన్ పవర్,జూలై 7

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఇంచార్జ్ మినిస్టర్ అనగాని సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలపై జరిగిన చర్చల్లో ఆయన సచేతన సూచనలు చేశారు.

## సుపరిపాలనలో తొలి అడుగు విజయవంతం చేయండి- యువ నాయకుడు కళ్యాణ్ రెడ్డి

పెళ్లకూరు, పెన్ పవర్, జూలై 7

పెళ్లకూరు మండలంలో మంగళవారం జరగబోవు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఒక సంవత్సరం పరిపాలన ప్రతిష్టాత్మకంగా పూర్తి చేసుకున్న సందర్భంగా సూళ్లూరుపేట శాసన సభ్యురాలు నెలవల. విజయ శ్రీ ఆధ్వర్యంలో తాల్వాయిపాడు, కానూరు రాజుపాలెం, శిరసనం బేడు, చావాలి మొదలైన గ్రామాలలో జరిగే ఈ కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కళ్యాణ్ రెడ్డి పిలుపునిచ్చాడు, ఈ కార్యక్రమానికి సంబంధించి ఆయా గ్రామస్థాయి నాయకులతో అన్ని విధాల ఏర్పాటు చేసినట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశాడు.



## అవుట్సోర్సింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి.

కావలి పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ ) జూలై 7

ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో బాగాంగ సోమవారం మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట దర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అద్యక్ష కార్యదర్శి ఆదినారయణ, వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ మున్సిపాలిటీ లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్, ఇంజనీరింగ్ కార్మికులకు కూలీలు, ఆఫీస్ టౌన్ ప్లానింగ్ సిబ్బందికి జి.ఓ.ఎం.ఎస్ 36 ప్రకారం వేతానాలు పెంచాలని పర్మినెంట్ కార్మికుల పెండింగ్ లో ఉన్న అరు డిఏలు ఇవ్వాలని రిటైర్డ్ అయిన కార్మికులకు గ్రాట్యుటి రాష్ట్ర ప్రభుత్వం సత్వరం విడుదల చేయాలని తెలిపారు. రిటైర్డ్ అయిన మరణించిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు తిరిగి పనులు కల్పించాలని స్కూల్ స్వీపర్లకు కనీస వేతనం రూ 21 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోవిడ్ 19 లో తీసుకున్న డైలీవేజ్ కార్మికులను అవుట్ సోర్సింగ్ కార్మికులుగా గుర్తించాలి అని డైలీవెజ్ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు రూ 20 వేలు పెంచాలని డైలీవేజ్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలన్నారు. జులై 9 న జరిగే దేశ సార్వత్రిక సమ్మెను కర్షక కార్మికులు పాల్గొన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమనికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లి అంకయ్య, ఏ.ఐ.టి.యు.సి నియోజకవర్గ కార్యదర్శి రవి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు దమ్ము దర్గాబాబు, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు .




## అందుల ప్రతిభకు అనువైన వేదికలు సిద్ధం చేయాలి

### జెసిఐ అంతర్జాతీయ కమిషన్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి



తిరుపతి/పెన్ పవర్/ జూలై 07

క్రీడల్లో రాణించేందుకు అంధత్వం అడ్డుకాదని జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ - ఇండియా అంతర్జాతీయ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఎన్ బి హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తుమ్మలగుంట కెవిఎస్ పార్క్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి అంధుల క్రికెట్ పోటీల ప్రారంభం సందర్భంగా ఆయన విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. జాతీయ టెన్నిస్ క్రీడాకారుడు అయిన ఆయన మాట్లాడుతూ అంధులు అనేక రంగాలతో పాటు క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్రికెట్ అసోసియేషన్ ఫర్ బ్లైండ్ ఇన్ ఏపీ డేవిడ్ జాన్, భారత జాతీయ అంధ క్రికెట్ జట్టు కెప్టెన్ అర్జున అవార్డు గ్రహీత అజయ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధులు అన్ని విధాలా సమర్థులని తెలిపారు. సరైన మార్గదర్శనం, శిక్షణ, అవసరమైన వనరులు అందితే వారు అంతర్జాతీయ స్థాయిలోనూ రాణి స్తారని చెప్పారు. క్రీడలు శక్తిని మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంపొందిస్తాయన్నారు. ఈ కారణంగా అంధులకు ప్రత్యేక క్రీడా మైదానాలు, శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఆంధ్ర నుండి ఆరు జిల్లాల జట్లు ఇందులో పాల్గొంటారని తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ద్వారా క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వెళ్లేందుకు ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ తిరుపతి శాఖ చైర్మన్ శేష సాయి, గట్ల ఫౌండేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, దివ్యంగ సేవా క్షేత్రం ప్రెసిడెంట్ ముని లక్ష్మి క్రీడాకారులు పాల్గొన్నారు.

# ధ్యాంక్యూ లోకేష్ సార్

బ్యూరో పెన్ పవర్, నెల్లూరు జూలై 7:

నారా లోకేష్ : ఏమ్మా ఏ క్లాస్ చదువుతున్నావ్. తల్లీ..
విద్యార్థిని : ఫోర్త్ క్లాస్ సార్..
నారా లోకేష్ - ఏ స్కూల్లో చదువుతున్నావు.
విద్యార్థిని: ఇందుకూరు పేట జి ఆర్ ఎం హైస్కూల్ సార్
నారా లోకేష్ : మీ స్కూల్ లో భోజనం బావుందా ..?
విద్యార్థిని: చాలా బావుంది సార్.
నారా లోకేష్ : తల్లికి వందనం డబ్బులు వచ్చాయా..
విద్యార్థిని: నాకు, మా తమ్ముడికి ఇద్దరికి వచ్చాయి సార్
నారా లోకేష్ : గుడ్ బాగా చదువుకోవాలి.

నెల్లూరు మాగుంట లేఅవుట్ లోని విపిఆర్ నివాసంలో విద్యా శాఖామంత్రి లోకేష్ విద్యార్థులతో ముచ్చటించిన తీరిది. తమతో నారా లోకేష్ ఆప్యాయంగా మాట్లాడటంపై చిన్నారులు మురిసిపోయారు. సోమవారం కోవూరు నియోజకవర్గంలోని వివిధ పాఠశాలలకు చెందిన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు మంత్రి కి గులాబీలు ఇచ్చి ఆత్మీయంగా పలకరించారు. తల్లికి వందనం కింద డబ్బులు వేయడంపై విద్యార్థులు మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవ తీసుకొని ఆధార్ కార్డులు ఇప్పించడంతో తల్లికి వందనం లాంటి ప్రభుత్వ పధకాలకు అర్హులయ్యామని విద్యార్థులు చెప్పడంతో మంత్రి లోకేష్ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ని అభినందించారు. సీఎం చంద్రబాబు ఆలోచనలతో ప్రతి పాఠశాలలో సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు. మీరంతా బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని చిన్నారులను ఉద్దేశించి మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి , అర్జున్ రెడ్డితో కలిసి చిన్నారులతో ఫోటో దిగారు.





## "బెస్ట్ బ్లడ్ డొనేషన్ మోటివేటర్ గా టి.వి.ఎస్. ట్రస్ట్ ఛైర్మన్ తోట. వెంకటేశ్వర్లు"





కావలి పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) జులై 7

ప్రపంచ రక్త దాన దినోత్సవము-2025 సందర్భంగా కావలి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహించిన సాంస్కృతిక పోటీలకుగాను ముగింపు సభలో రక్తధాన సేవలకు సంబందించి టి.వి.ఎస్. మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తోట. వెంకటేశ్వర్లు ను ఎమ్మెల్యే దగుమాటి. వెంకటకృష్ణారెడ్డి శాలువతో ఘనంగా సత్కరించి "బెస్ట్ బ్లడ్ డొనేషన్ మోటివేటర్ అవార్డు" అనే మెమంటో ను బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ తోట. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెడ్ క్రాస్ యాజమాన్యం ఇదివరకు 93 మందిని కావలి రెడ్ క్రాస్ సొసైటీ లో లైఫ్ మెంబర్స్ గా చేర్పించినందుకుగాను తనను ఘనంగా సన్మానించడమ్ జరిగిందని, బ్లడ్ క్యాంప్ నిర్వహించినందుకు మరల ఈరోజు ఎమ్మెల్యే చేతుల మీదుగా సత్కరిస్తున్నందుకు తనకు రెడ్ క్రాస్ సొసైటీ పట్ల ఎక్కువ బాధ్యత ఉందని భావిస్తూ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అదనపు బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో అప్పాజీ...

ఎంపీడీవో. డిప్యూటీ ఎంపీడీవోను సత్కరించిన స్థానిక నాయకులు





సీతారాంపురం పెన్ పవర్ జూలై 7

సీతారామపురం మండల అభివృద్ధి అధికారిగా అప్పాజీ సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలను చేపట్టారు. ఇప్పటికీ ఉదయగిరి మండల ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తూ సీతారామపురం మండల ఎంపీడీవో గా అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ డిప్యూటీ ఎంపీడీవో గా పని చేస్తున్న భార్గవి ని ఇటీవల బదిలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో అప్పాజీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి మండల అభివృద్ధికి పనిచేస్తానని ఆయన తెలిపారు. ఆయనను సర్పంచి కొడవటికంటి భాగ్య కుమారి, మాజీ మండల ఉపాధ్యక్షుడు రామిశెట్టి తిరుపతయ్య, సచివాలయాల సిబ్బంది శాలువాలతో సత్కరించి ఆహ్వానం పలికారు.

## ఈనెల 10వ తేదీన టీచర్ పేరెంట్ మీటింగ్

### ఎం ఈ ఓ మస్తాన్వలి

సీతారాంపురం పెన్ పవర్ జూలై 7




రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సీతారామపురం మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఈనెల 10వ తేదీన పేరెంట్స్ టీచర్ మీటింగ్ ను నిర్వహించాలని ఎంఈఓ మస్తాన్వలి సోమవారం తెలిపారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం ఇప్పటికే పేరెంట్స్ టీచర్ మీటింగులో అనుసరించాల్సిన నియమాలను సీతారామపురం మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం, ఉపాధ్యాయులకు తెలిపామన్నారు.

## వైభవంగా శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ద్వాదశితిరువారాధన

బైరెడ్డిపల్లి/పెన్ పవర్/జులై7

బైరెడ్డిపల్లి లోని పురాతన శ్రీ కోదండరామస్వామి ఆలయంలో సోమవారం వైభవంగా ద్వాదశితిరువారాధన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవత మూర్తులను వివిధ ఆభరణాలు, సుగంధ పుష్పాలు ధరింపచేసి ప్రత్యేక వేదికపై ఆశీనులుచేసి విశేషపూజలను అర్చకులు తిప్పాచార్యులు బృందం చే కొనసాగింది. అనంతరం ఆలయంచుట్టు ఉత్సవమూర్తులను ఊరేగించి ప్రకారోత్సవం చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులకు ఉత్తరద్వార దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కొత్తమాచు వెంకటాచలపతి కుటింభికులు ఉభయదార్లు గా వ్యవహరించి అన్నప్రసాధ వితరణ చేపట్టారు.







# 39 వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

## హాజరైన టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి









**కావలి పెన్ పవర్ జూలై 7**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలతో నాయకులు మమేకమై ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి ప్రజలకు టిడిపి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయా.. లేదా... పరిపాలన ఎలా ఉంది అనే తెలుసుకోవడానికి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలిసి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలుసుకొనేందుకు వినూత్న రీతిలో సుపరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమాన్ని నిర్వహించాలని తలపెట్టారు. వారి ఆదేశాల మేరకు సోమవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సూచనలు మేరకు 39వ వార్డులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు మరియు పొట్లూరు శ్రీనివాసులు వార్డు నాయకు ప్రళయ కావేరి మల్లికార్జునతో కలిసి ఇంటింటికి ఈ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రతి గృహానికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని తెలుగుదేశం పార్టీ సుపరిపాలన ఎలా ఉంది అని తెలుసుకోవడం జరిగింది.అనంతరం మలిశెట్టి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలు సుభిక్షంగా ఉన్నారని అభివృద్ధిలో ముందుకి కొనసాగిపోతున్నట్లు తెలిపారు.అలాగే అదే క్రమంలో కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుపోతున్నట్లు తెలిపారు. ప్రతి సమస్యల పరిష్కారానికి మేము కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వార్డు ఇంచార్జ్ ప్రళయ కావేరి మల్లికార్జున ఆధ్వర్యంలో బూతు కన్వీనర్లు యూనిట్ ఇంచార్జ్ మరియు ఇంచార్జ్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ చిత్తాడి శ్రీనివాసులు, రవి, శ్రీనివాసచార్యులు రాజేష్,వార్డు నాయకులు, మహిళా కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకటాచలంలో మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం



**వెంకటాచలం, (పెన్ పవర్) జులై 7**

వెంకటాచలం మండల కేంద్రంలో సర్వేపల్లి క్రాస్ రోడ్ వద్ద జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం పలికారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. నెల్లూరు పర్యటన ముగించుకొని రేణిగుంట విమానాశ్రయానికి రోడ్డు మార్గాన వెళుతున్న లోకేష్ కాన్వాయ్ ను నిలిపి స్వాగతం పలికారు. లోకేష్ కు పుష్పగుచ్ఛాన్ని అందించారు. టీడీపీ నేతలు, కార్యకర్తలకు లోకేష్ అభివాదం చేస్తూ కరచలం చేశారు. లోకేష్ రాకతో పెద్దఎత్తున బాణసంచా కాల్చారు.

## రాష్ట్ర విద్య, ఐటీ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన వి ఎస్ యు వైస్ ఛాన్సలర్.



**వెంకటాచలం, (పెన్ పవర్) జులై 7**

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మరియు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ కె. సునీత రాష్ట్ర విద్య, సమాచార సాంకేతిక శాఖ మంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.

## నాయుడుపేట అంబేద్కర్ గురుకుల పాఠశాలలో లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమం




**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 7**

పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో, పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో లీగల్ రైట్స్ అసోసియేషన్ ద్వారా న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతికి చెందిన న్యాయ విద్యార్థులు కోటపురి కార్తిక్, కలపాటి.మహర్షి, పి.చైతన్య, సూర్యనారాయణ మరియు వారి బృందం పాల్గొని పౌరుల హక్కులు, న్యాయ వ్యవస్థ ప్రాధాన్యతపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు.భావితరాల పౌరులైన విద్యార్థులు ముఖ్యంగా తెలుసుకోవలసిన చట్టంపై ప్రాథమిక అవగాహన కల్పించి, విద్యార్థుల్లో న్యాయవ్యవస్థ పట్ల చైతన్యం పెంపొందించేలా చర్చలు సాగించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాయుడుపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆశ.చెంచు కృష్ణయ్య,బార్ అసోసియేషన్ మాజీ గౌరవధ్యక్షులు వెందోటి.పార్థసారథి రెడ్డి,సీనియర్ న్యాయవాదులు ఏం.సోమశేఖర్ హాజరై చట్ట పరిధిలో ఎలా న్యాయం పొందాలి,న్యాయ సహాయం ఎప్పుడు అవసరమవుతుంది వంటి అంశాలపై విలువైన సూచనలు అందించారు.ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో న్యాయ సూత్రాలపై అవగాహన పెంచి, సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా వారిని తీర్చిదిద్దడంలో సహాయపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో....

## ఏడాది పాలనలో... చేసిన మంచిని వివరించిన....

### మాజీ మండల ఉపాధ్యక్షులు సోమనబోయిన రాజశేఖర్.....

**సీతారాంపురం పెన్ పవర్ జూలై 7**

కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి గురించి వివరిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చిన్న భిన్నమైన పరిస్థితుల్లో అభివృద్ధికి సంక్షేమాన్ని జోడించి సుపరిపాల అందిస్తున్న ఘనత నారా చంద్రబాబు నాయుడు ది అని సీతారాంపురం మండల ఉపాధ్యక్షులు సోమనబోయిన రాజశేఖర్ సోమవారం సాయంత్రం బెస్త కాలనీ కరెంట్ ఆఫీస్ నందు గల గ్రౌండ్ నందు పరిపాలన లో తొలి అడుగు కరపత్రాలను ఇచ్చి ప్రభుత్వం చేసిన మంచి పనులు గురించి. రకాల గురించి వివరించడం జరిగింది. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని ఖజానా ఖాళీ చేసి లక్ష రూపాయలు అప్పును మిగిల్చి వెళ్లిందన్నారు. ప్రభుత్వం అమలుపరిచిన ప్రతి పథకాలు అందాయా లేవా అని వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని సీతారాంపురం మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్ ఆదేశాలు మేరకు . అలాగే మండల కోఆర్డినేటర్ చింతల శ్రీను సూచనల మేరకు నిర్వహించడం జరిగిందన్నార మన ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ గారి పనితీరు ఎంతో అద్భుతంగా ఉందని వారు చేసిన పనితీరును ఇంతవరకు ఏ శాసనసభ్యులు కూడా చేయలేదని వారికి వివరించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తోట మాల్యాద్రి. వెంకటరమణ. మహమ్మద్ అలీ. తదితరులు పాల్గొన్నారు.



# రొట్టెల పండుగ కోసం కూటమి ప్రభుత్వం రూ.10 కోట్లు ఖర్చుపెట్టింది

- తెలుగువారు ఎక్కడున్నా సంతోషంగా ఉండాలి
- నెల్లూరులో బారా షహీద్ దర్గా రొట్టెల పండుగలో పాల్గొన్న మంత్రి లోకేష్
- ఆరోగ్యం రొట్టెను స్వీకరించిన మంత్రి









**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు జూలై 7:**

రొట్టెల పండుగ కోసం కూటమి ప్రభుత్వం రూ.10 కోట్లు ఖర్చుపెట్టిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మతసామరస్యానికి ప్రతీకైన నెల్లూరు నగరంలోని బారాషహీద్ దర్గా రొట్టెల పండుగలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా దర్గా ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు కూటమి ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం బారా షహీద్ దర్గాను సందర్శించారు. ముస్లిం మత పెద్దలు నారా లోకేష్ కు గలఫ్ ను అలంకరించారు. దర్గాలో ఉన్న మహ్మద్ ప్రవక్త అనుచరులు 12 మంది అమరవీరుల చిహ్నాలపై చాదర్ లను కప్పి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం స్వర్ణాల చెరువులో ఆరోగ్యం రొట్టెను స్వీకరించి మంత్రి పి.నారాయణ, మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలకు పంచిపెట్టారు.

ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కులమతాలకు అతీతంగా ప్రజలందరూ సంతోషంగా ఉండాలని చక్కటి పాలన అందిస్తున్నాం. 2014 తర్వాత రొట్టెల పండుగ అద్భుతంగా జరిగేది. ఆనాడు నారాయణ గారు మంత్రిగా ఉన్నప్పుడు నిధులు కేటాయించారు. అనేక పనులు చేపట్టారు. ఈ సారి కూడా ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. రూ.10 కోట్లు ఈ కార్యక్రమం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చుపెట్టడం జరిగింది.

టీడీపీ, కూటమి ప్రభుత్వం ఆలోచన ఒక్కటే.. తెలుగువారు ఎక్కడున్నా సంతోషంగా ఉండాలని, దేవుడు ఆరోగ్యంగా చూసుకోవాలనే లక్ష్యంతో మేమంతా ప్రార్థిస్తూ ఉంటామన్నారు. ఈ రోజు రొట్టెల పండుగలో ఏ రొట్టె తీసుకోవాలనేది బాగా చర్చించాం. నేను బలంగా నమ్మేది బాబు ఆరోగ్యంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. అందుకే ఆరోగ్యం రొట్టెను తీసుకోవడం జరిగింది. ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ కూటమి ప్రభుత్వానికి ఉండాలి. ఏ బాధ్యతతో అయితే ప్రజలు గెలిపించారో దానిని నెరవేరుస్తాం. అహర్నిశలు ప్రజల కోసం పనిచేస్తాం. ఎక్కువ మంది మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు ఉన్నారు. మంత్రివర్గంలో 17 మంది కొత్తవారు ఉన్నారు. కసితో పనిచేయాలనే లక్ష్యంతో ఉన్నాం. సుపరిపాలనలో తొలి అడుగు వేశాం. నాలుగేళ్లలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేపడుతుందన్నారు.

# ఘనంగా వినాయక సాగర్ వాకర్స్ వార్షికోత్సవం

### సభ్యులకు డిస్కౌంట్ వైద్య సేవలు

### నూతన సభ్యులు, క్లబ్బుల ఏర్పాటుకు కృషి

### ఎలెక్ట్ ప్రెసిడెంట్ రవిరాజు వెల్లడి



**తిరుపతి/పెన్ పవర్/జూలై 7 :**

ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా సభ్యులను, క్లబ్బులను ఏర్పాటు చేయడానికి కృషి చేయనున్నట్లు ఎలెక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి రాజు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి తిరుపతిలో శ్రీ వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కట్ చేసి ప్రసంగించారు. డాక్టర్ రవి రాజు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్థాయిలో లక్షలాది మంది సభ్యులతో వాకర్స్ అసోసియేషన్ లు నిత్యం పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయి అన్నారు. వాకర్ సభ్యులకు వివిధ ఆసుపత్రులలో డిస్కౌంట్ వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ నెలలో పార్వతీపురంలో జరిగే ఇంటర్నేషనల్ వాకర్స్ సమావేశానికి అన్ని వాకర్స్ అసోసియేషన్ లోని ముఖ్య నేతలను ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ఐఎంఏ అధ్యక్షులు ఆర్ఆర్ రెడ్డి మాట్లాడుతూ మంచి ఆరోగ్యానికి, దేహదారుధ్యానికి నడక ముఖ్యమన్నారు. నగర పరిధిలోని వివిధ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులను, ఇతర ప్రముఖులను ఘనంగా సన్మానించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో డాక్టర్ రవి రాజు, ఆర్ఆర్ రెడ్డి, మాధవ నాయుడు, కోనేటి రవి రాజు, కృష్ణ ప్రసాద్, సాంబశివారెడ్డి, బాలాజీ, కృష్ణమూర్తి, సాయి కృష్ణమరాజు, సుకుమార్ రాజు,వెంకట్ రాయల్, శాంబోల హరినాథ్, అధిక సంఖ్యలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా వెటరన్ ఫుట్ బాల్ టోర్నమెంట్ విజేత నెల్లూరు మాస్టర్ టీమ్




**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 7**

చెన్నై లో జరిగిన సౌత్ ఇండియా వెటరన్ ఫుట్బాల్ టోర్నమెంట్ లో నెల్లూరు మాస్టర్ టీమ్ విజేతగా నిలిచి కప్ కైవసం చేసుకుంది.ఈ ఫుట్బాల్ టోర్నమెంట్ లో నెల్లూరు మాస్టర్ టీమ్,కేరళ,తమిళనాడు, కర్ణాటక టీమ్స్ పాల్గొన్నయి. హోరాహోర గా జరిగిన మ్యాచ్లో నెల్లూరు మాస్టర్ టీమ్ విజేతగా నిలిచి కప్ కైవసం చేసుకుంది.ఈ ఫుట్బాల్ టోర్నమెంట్ లో నాయుడుపేట కు చెందిన గోల్ కీపర్,ఫుట్ బాల్ కోచ్ సయ్యద్ గౌస్ భాష మంచి ప్రతిభ కనబరచి టీమ్ విజయానికి శ్రమించారు.ఈ సందర్భంగా విజేతగా నిలిచిన నెల్లూరు మాస్టర్ టీమ్ సభ్యులకు కు పలువురు పట్టణ ప్రముఖులు, క్రీడాభిమానులు అభినందనలు తెలియజేశారు.

## శ్రీ లోకేష్ కు వీడ్కోలు పలికిన ఎం సుబ్బయ్య



**శ్రీకాళహస్తి పెన్ పవర్, జూలై 7 :**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి యువ నాయకులు నారా లోకేష్ బాబు నెల్లూరు రొట్టెల పండగ దర్శనార్థం రేణిగుంట విమానాశ్రయం విచ్చేసిన శుభ సందర్భంగా లోకేష్ బాబు కలిసిన ఎం సుబ్బయ్య. ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి సభ్యులు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

### పద్మశ్రీ కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**బోగోలు పెన్ పవర్ జులై 7**

బోగోలు మండలం బిట్రగుంట లో ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడు మర్లపాటి బాబు మాదిగ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ హాజరై జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ; ఆరోగ్యశ్రీ పథకానికి మూల కారకుడు వికలాంగుల హక్కుల కోసం చిన్నపిల్లల గుండె ఆపరేషన్ల కోసం అచంచల పోరాటం చేసిన నాయకుడు; పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అని తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ మరియు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మ దినోత్సవ; ఒకే రోజు జరుపుకోవడం శుభపరిణామం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ;తాడిపత్రి ఇజ్రాయిల్ ,మర్లపాటి రాజయ్య,పులివెందుల గోవిందరాజులు, రవి, శంకర్, బి ఫిలిప్,బి జీవన్,జి దిలీప్,పి సుబ్బరాయుడు,వై పిలోమన్ రాజ్, జి శ్యాం సుందర్,మర్లపాటి పాపారావు,పి సుమంత్,జాషువా జగనాథ్, ఏ అద్భుత రాజ్ ,జి విజయ్ ,వై నాగేంద్రబాబు, గోసాల శ్యామ్,జి సంజయ్, పి వినోద్, ప్రశాంతు,బి విజయ్, కిరణ్, కే బన్నీ , జి నితిన్, పి వంశీ,పి దీపక్ పాల్గొన్నారు.

